"ఏం చెమ్మ మంటారమ్మా!... మాకూ తెలియదు. నిద్దట్లోనే పోయారన్నారు... సెల్‌ఫోన్ అందింది. వెంటనే రైలెక్కేశాం... అన్యాయం చేసి వెళ్లిపోయారమ్మా

# అమ్మ ఒక బొమ్మ!

మమ్మల్ని... మరో పదేళ్లుంటారనే ఆశపడ్డాం" అని చెబుతోంది... పరామర్శించ వచ్చిన వాళ్లకి రెండో కోడలు


నీల కాంతమ్మ గారి ఫోటో ముందు దీపం సన్నగా వెలుగుతోంది... దాని వెలుతురు కన్నా ఫోటోలో ఉన్న కాంతమ్మ గారి నవ్వు మొహమే ప్రకాశమానంగా ఉంది. ఇల్లంతా బంధువులతో నిండిపోయివుంది. ఇద్దరు కూతుళ్లూ, ముగ్గురు కోడళ్లుమాత్రం దుఃఖం పులుముకున్న మొహాలతో కొత్త వాళ్లెవరైనా వచ్చేసరికి కళ్లు ఒత్తుకుంటున్నారు. వాళ్లు అటు పోగానే వాళ్ల కుటుంబాల గురించి మాట్లాడుకుంటున్నారు. అందరి కూతూహలం ఆమె బంగారం ఎక్కడ

**'శాంతిశ్రీ'**

ఎంత దాచిందీ అన్నదే...

"అయిపోయింది. అంతా అయిపోయింది" మా దొడ్డ యిల్లాలు వెళ్లి పోయిందటున్నారంతా...

నీల కాంతమ్మగారి ముగ్గురు కొడుకులు శ్మశానం నుంచి తిరిగి వచ్చేశారు. పరామర్శలు, సంతాపాలు వాటి మధ్య గల కుశల ప్రశ్నలు కాఫీలు, టిఫిన్‌లు అన్నీ దేనికదే సాగుతున్నాయి.



మేడమీది గదిలో కాంతమ్మగారి మనుమలు మనుమరాండ్రూ అంతా నో పది పన్నెండు మంది సి.డి ప్లేయర్ మీద ఏవో సినిమాలు తెచ్చి వేసుకుని చూస్తూ ఆ ఇంట్లో ఒక మరణం సంభవించి నలభక్ష్మ ఎనిమిది గంటలు అవలేదన్న సంగతే మరచిపోయి ప్రవర్తిస్తున్నారు. వెళ్లి పోయిన బామ్మ లేదా అమ్మమ్మ గురించి వాళ్లకి తెలియక కాదు కాని చాలాకాలం తరువాత ఒక చోట కల్సుకున్న హడావుడిలో వాళ్లున్నారు.

నీల కాంతమ్మగారి కూతుళ్లలో ఒకరు ఒరిస్సా నుంచి, రెండో ఆమె కలకత్తా నుంచి వచ్చారు. కొడుకులలో యిద్దరు బొంబాయిలో ఇంచు మించు సెటిల్ అయిపోయారు. పెద్దవాడు మాత్రం గుంటూరులోనే గవర్నమెంటు ఆఫీసరు ఆ ఇల్లు పిత్రార్జితమే అమ్మ పేరునే ఉంది.

కోడళ్లకి వాళ్ల సంతానం గురించి ఒకరికి ఒకరు చెప్పుకోడమే సరిపోయింది. అమెరికాలో ఉన్నవాళ్ల గురించి, అమెరికా పోయే ప్రయత్నాలలో వున్న వాళ్ల గురించి ఎంత సమయమూ చెప్పుకోడానికే సరిపోతోంది. అయినా అత్తగారి పటం ముందు కాస్సేపు కూర్చుని మధ్య మధ్య కళ్లు ఒత్తు కుంటూనే వున్నారు.

ఇద్దరు ఆడబడుచుల్నీ వాళ్లు అంతగా ఏడుస్తూ లేక పోయినా అయినా కోండొదినా వూరుకోండి అత్తమ్మ గారికేం దర్జాగా వెళ్లి పోయింది అంటూ ఓదార్చుతున్నారు.

నీలకాంతమ్మగారికి అరవై అయిదు ఈ మధ్యనే నిండింది. కీర్తి శేషుడైన భర్త కెమికల్ యింజనీర్ ఆమె కూడా ప్రభుత్వకార్యాలయంలోనే స్టెనోగా పనిచేసి రిటైరైంది. ఆమె మరణించినది సొంత యిల్లే అంచేత పెద్ద కొడుకూ, భార్యా పిల్లలు నాతోనే వుంటున్నారు అనేది ఆమె...

కాకపోతే అమెరికాలో వున్న పెద్దబ్బాయి కూతురు డాక్టర్ "హనుమా" మాత్రం బామ్మ భౌతిక కాయాన్ని చూడలేక పోయింది. విమానం టిక్కెట్ దొరకలేదు. బామ్మ

కోడళ్లకి వాళ్ల సంతానం గురించి ఒకరికి ఒకరు చెప్పుకోడమే సరిపోయింది. అమెరికాలో ఉన్నవాళ్ల గురించి, అమెరికా పోయే ప్రయత్నాలలో వున్న వాళ్ల గురించి ఎంత సమయమూ చెప్పుకోడానికే సరిపోతోంది. అయినా అత్తగారి పటం ముందు కాస్సేపు కూర్చుని మధ్య మధ్య కళ్లు ఒత్తు కుంటూనే వున్నారు.

ప్రోత్సాహంతో హనుమా అంటే హనుమాయమ్మ స్టేట్స్‌కి వెళ్లింది కూడా పోయినేడాదే అంతా అనుకుంటున్నారు, తన భర్తపేరు హనుమంతరావును "హనుమ"గా మార్చి నీలకాంతమ్మ ఆ అమ్మాయికి పెట్టింది కనుక తన బంగారం గట్రా ఆమె కోసం యిచ్చేసుంటుందని బయటికి ఎవరూ అనలేక పోయినా అందరి కళ్లూ నీలకాంతమ్మగారి బీరువామీదే...

ఇల్లు ఎవరికి రాసిందో...బంగారం గాజులెన్నో మెడలో రెండు మూడు గొలుసులుండాలి. అదీగాక పెన్షన్ సొమ్ములు ఏ బ్యాంకులో వేసుకుందో...ఇవే లోపాయికారిగా సంతానం అంతా చర్చించుకుంటున్నారు.

నీలకాంతమ్మని మా దగ్గరికిరా అంటే మాతో నాల్రోజులు వుండరాదా అంటూ సంతానంలోని ప్రతి ఒక్కరూ ఈ మధ్యనే బోలెడంత ప్రేమలు అభిమానాలు ఒలక బోశారు.

కానా, నీలకాంతమ్మ మాత్రం గుంటూరుకు తిరుగుటపాలో వచ్చి తానూ భర్తా మొదట్నుంచి వుంటున్న గదిలోనే పుస్తకాల మధ్య గడిపేది.

సంతానాన్ని గొప్ప గొప్ప ఉద్యోగాలలో చూడాలన్న ఆమె కోరిక కూడా నెరవేరింది కాని ఏమిటో రాను రాను విరక్తి మాత్రం బాగా పెరిగి పోయింది. "ఎవరికి ఎవరు? వీళ్లందరికీ నేనో బొమ్మలనండీ" అంటూ స్వగతం పలికేది ఆమె భర్త ఫోటో ఎదుట నిలబడి...


బొంబాయిలో ఉన్న ఓ కొడుకు కొడుకు జగన్ మాత్రం బామ్మా! నువ్వు బొమ్మలాగాంటావే. మాకు హూంవర్క్‌లు చేస్తూ మాదగ్గరే వుండవే" అనేవాడు అంటూ చనువుగా వుంటారని అక్కడికి ఎక్కువగా పోయేదామె. కాని ఆ కొడుకూ కోడలూ బయటికి దొంగ వినయం నటిస్తున్నారని అనుకొనేది.

"రమ్మంటారు నాలుగురోజులకే పొమ్మంటారు. అందరూ అందరే. మీ నాన్న సంతానంలో ఒక్కరు నా మీద నిజంగా ప్రేమ గలవాళ్లు లేరు అనేదామె. మంబాయి కొడుకుని దెప్పిపొడుస్తూ తండ్రి లక్షణాలు ఒక్కళ్లకి రాలేదంటూ వుండేది.

"తాత్యా అంతా గ్రేటా? ఆయనంటేనే అందరికీ అంతలైకింగా?" అన్న చిన్న పిల్లల్ని చేరదీసుకుని నవ్వేసేదామె.

అందరూ ఆయన మీద ప్రేమ ఒలక బోస్తూంటారు... ఆయనగారు ఈ లోకంలో విడిచి పోయాడుగా అది వాళ్ల ప్రేమకి కారణం" అంటూ మాట మార్చి వాళ్లని ముస్తాబు చెయ్యడమో భోజనాలు పెట్టడమో చేసేది.

ఏంట్రా మీ బామ్మని ఆడిస్తున్నారూ మా అమ్మని ఒక బొమ్మ అనుకుంటున్నారా? అంటూ పెళ్లాంతో కారెక్కి పార్టీలకు వెళ్లి



పోయేవాడు హరిప్రసాద్.

పదేళ్ల కొడుకుని, ఆరేళ్ల కూతుర్ని నిశ్చింతగా ఆమె దగ్గర వదిలేసి భార్యతో షైర్‌లకీ, పార్టీలకీ తిరుగుతూంటాడు. "అమ్మ తంటాలు అమ్మ పడుతుందిలే" అనే వాడు ధీమాగా...

నీలకాంతమ్మ చదువుకున్నది. వుద్యోగం చేసింది. ఎక్కడవున్నా ఆమె నాలుగు వేల రూపాయిల పెన్షనూ అందుకుంది. "ఇదేరా నా గ్లామర్ మీ బాబు, బాబాయ్, మీ అమ్మా, అత్తా అంతాకూడా మీ కోసమేరా నన్ను తెచ్చి పెట్టుకుంటూరారా"అంటూ మనుమలికి పోకెట్ మనీలు, బహుమానాలు కొని ఇస్తూండేది. "బొంబాయి గాలి నాకు పడ్డట్టుంది రా... పొడి దగ్గు కాస్త తగ్గిందీ" అనేది కోడలితో...

కోడలు శాలినీకి వాళ్ల మమ్మీడాడీ వస్తున్నారు అంటే అత్తగారు కూడా అదేసమయంలో వుండటం ఇష్టంలేదు. అర్జంటుగా కలకత్తాలో ఉన్న ఆడబడుచుకి ఫోన్ చేసింది. "అత్తమ్మకి మీ "మున్నా"గాడి మీద గాలి మళ్లింది...ఇరవై నాలుగు గంటలు వాడి కబుర్లే...అంటూ అన్యాపదేశంగా తన మనసులో ఉన్న మాటని బయటపెట్టింది.

"మున్నా అమ్మమ్మతో ఆడుకోవడం అంటే అదో వెర్రి అనుకో వదినా... కాని నువ్వు పంపుతావా? మీ పిల్లలికి చేసే వాళ్లెవరున్నారు కనుక ?' అన్నది దీపిక.

అటుచేసి చిటు చేసి దీపిక అమ్మని తక్షణం పంపదూ మా వంటామె శాయిబాయమ్మ ఓవారం రోజులు సెలవు కావాలి అంటోంది" అని అసలం విషయం

తేల్చేసింది.

నీలకాంతమ్మకి దీపిక అంటే యిష్టమే కాని అల్లుడు జర్దాకిల్లీ తింటాడని కోపం. మనసొసైటిలో గ్రాండ్‌మా, గ్రాండ్‌పా, అంటేనే కేర్‌టేకర్స్ అన్న భావన వుంది... నీలకాంతమ్మ ఎన్నోమార్లు వోల్డేజీ హోమ్‌కి పోతే బెటర్. హాయిగా ఫ్రెండ్స్‌గా బోలెడుమంది ఉంటారు. అనుకునేది. "అసలు మాపిల్లలు నేను చదువు కున్నదానిని, ఉద్యోగం చేసిన దాన్ని అన్న సంగతే మరచి పోయారు.


"ఒరేయ్ చిన్నాడా? నీకు ఇంగ్లీషులో ఫస్టు మార్కులు ఎట్లా వచ్చేవిరా... స్పెల్లింగ్ మిస్టేక్స్ రాస్తే యింపోజిషన్ ఎవరు ఇచ్చే వాళ్లురా...నీ పిల్లలి పాఠాలు నేను దిద్దితే అట్లా ఆ ముదం తాగిన వాడిలా చూస్తావేరా... ఈవెధవలు అటు మరాఠీ భాష రాక ఇటు ఇంగ్లీషు తప్పులు మాట్లాడటం చూస్తే నాకు దుఃఖంగా వుంది. ఇంచక్కా మన తెలుగులో మాట్లాడటం అలవాటు చెయ్యండ్రా ఇంట్లో నైనా సోకాల్డ్

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో**
**ప్రోత్సాహక బహుమతి పొందిన కథ**

హిందీ ఏమిటీ? అదేనా ఒక్క వ్యాసం సరిగ్గా వుండదూ అని విసుకుంది ఓసారి.

నీకు తెలీదులే

అమ్మా! నీ



రోజులు క్షీపు మెషీన్‌ల రోజులు ఈ రోజులు కంప్యూటర్ కీ బోర్డు రోజులు...అంతా మారిపోయింది. ఆ ఇంగ్లీషు కాదు ఈ ఇంగ్లీషు" అంటూ వెళ్లి పోయాడు. నీలకాంతమ్మ చాలా సెన్సిటివ్... అది ఇలా ఇది అలా చెయ్యండి అని కోడలు ఇంగ్లీషులో చెబితే బాగా నొచ్చుకునేది. "బ్యాడ్ మానర్స్, నాకు పుటమాయింపులు అవీ ఇంగ్లీషులో కిట్టవ్ అని విసుక్కొనేది. క్లబ్‌కీ, కాన్ఫరెన్స్ యింటికీ పరిగెత్తె దాన్ని ఎందుకురా... మీ కోసమేగా... మీరు పెద్దాళ్లయ్యారు. ఇక ఫ్రీ గా తిరుగుదాం అనుకున్నాం నాన్నా నేనూ గాను గెదెద్దలం లాగ అయిపోయాం అని ఒక్కళ్లు అనుకోలేదు...ఇవాళ మీ నాన్న గారు వెళ్లిపోయారు...నేను రిటైరైపోయాను...ఏ ఇంటికి పోయినా నన్ను ఇంటికీ పిల్లలికీ కాపలా పెట్టేస్తున్నారు. తప్ప లేను వయసూ, మనసూ ధారపోయి ఇచ్చిన "సోషల్‌లైఫ్"లో నాకు వీళ్లు చోటు ఇవ్వలేక పోతున్నారు... అదేమిటో నేను వీళ్ల ఫ్రెండ్స్‌తో ఇంగ్లీషు మాట్లాడితేనే విడ్డూరంగా వుంటోంది. అయితే ఒక్కమాట బయటికి అనేది కాదు. "రాండ్రర్రా హోమ్ వర్క్‌లు చేయిస్తాను" అంటూ మనుమల్ని కేకేసేది అంతే...

"హోమ్ వర్క్‌లు ఆఫీసు వర్క్‌లు చేస్తూనే గడిచి పోయింది జీవితం. సముద్రంలో అలలు తగ్గటం ఎప్పుడూ హాయిగా స్నానం చేయడం ఎప్పుడు "హోం వర్క్" చేసే అమ్మ తాపీగా హోం వర్క్‌లు చేసే బొమ్మ అయిపోయింది. అంటే వోల్డేజీహోమ్ వర్క్...అంతా ఆటవిడుపుగా గడుపుదురు గానీ" అంటూ ఆహ్వానించేవాళ్లు.

మొత్తం సంతానం అయిదుగురి ఇండ్లలో ఇముడ లేక పోయేదామె. హాయిగా నా... తింటూ నేను వుంటాను అనుకొనేది. బొమ్మలకొలువులో వుంటేనే బొమ్మకి అందం. ఒంటరిగా పోతే "కీ" ఆగిపోయిన బొమ్మలై పోతాం నీలా" ఆఫ్టరాల్ ఇండియన్ సొసైటీలో అమ్మ ఒక బొమ్మ ఒక "రోబోట్" లాంటిది" అని మొగుడు హనుమంతరావు ప్రక్కన నిలబడి అంటున్నట్లుండేది. కాని పక్కన ఎవ్వరు లేరు. "అత్తమ్మా! శ్యాంబాబు కమ్మోడ్ దగ్గరికి వెళ్లి ఆడేసుకుంటున్నాడు ...మీరేమో కునుకు తీస్తున్నారల్లేవుంది" అన్నది కోడలు. "సారీ! చిన్నారీ..టి.వి.మీద ఏదో సెమినార్ లైవ్ వస్తోంది... అది చూస్తున్నాను"

"ఛడవకానా...నేను కనుక సరిపోయింది మీ తాతయ్య వుంటే నాలుగు అంటించేవారు పిర్రలు

వాచేలాగ...ఆయన మహాకోపిష్టి అంటూ...

నీలకాంతమ్మకి 'బామ్మా' అని పిలిస్తే బొమ్మా' అని పిలిచినట్లుండేది...అమ్మా అంటే ఏదైనా పని చెప్పటానికే పిల్లలు పిలుస్తున్నారనిపించేది. తిన్నగా గుంటూరు చేరుకున్నది. అందరూ చక్కగా సెటిల్ అయ్యారు. దూరంగా పోతే బెటర్... వృద్ధాశ్రమంలో పేయింగ్ గెస్ట్‌గా వుండిపోతాననుకుంది.

"అమ్మా! మా పరువు తియ్యకు" అంటారు ఏవో రుగ్మతలు, కీళ్లనొప్పులు, పొడిదగ్గు, గ్యాస్ అవీ వస్తే రామ్మా డాక్టర్ దగ్గరికీ అనేవారు కాదు కొడుకులు. "అమ్మా! మీ రెండో మనుమరాలిని డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్తావేంటి?... అది చిక్కి పోతోంది... ఏదేనా టానిక్ రాయించుకురా... నీ ఫ్రెండేగా లేడీ డాక్టర్ శకుంతలా దుష్యంత్' అన్నాడో సారి పెద్దవాడు.

000

కర్మకాండ అంతా అయింది...అమ్మ పటానికి దండలు వేసి ఎవరి గూటికి వాళ్లు వెళ్లి పోయే సన్నాహాలు పూర్తి అయ్యాయి. అంతా గుర్రుగానే వున్నారు...దండలు తెప్పించారు జ్యోతి వెలిగించారు కాని అమ్మయిలా ముంచుతుంది అనుకోలేదు అన్నాడు ధైర్యంచేసి రెండోవాడు, బంగారం నగలు లేవు. అన్నీ గిల్టునగలే బీరువాలో సుమన పసిగట్టింది.

అత్తయ్య కూతుళ్లకి త్రూబ్యాక్ డోర్ తోసేసింది కాబోలు" అన్నదామె.

కూతుళ్లు తిరగబడి కలియబడి పోయారు. "పుట్టింటి వెంట్రుక ముక్క కూడా మాకు చేరలేదు. అమెరికా పోతాను హనుమ రమ్మంటుంది...అక్కడ సొసైటీలో ఓల్డ్ పీపుల్‌కి స్పెషల్‌ట్రీట్ మెంటు వుంటుందీ అంటూ పాస్ పోర్టు కూడా తెచ్చుకుందిట అమ్మ... వున్నదంతా క్యాష్ చేసుకుందేమో"నని చిన్నకూతురు వ్యాఖ్యానించింది.

"ఇల్లు రాయించుకున్న పెద్దన్నయ్యనే ముందు దండ వేయన్వండి...అన్నది పెద్దకూతురు...

పెద్దబ్బాయి మండి పడ్డాడు...ఇదేం ఆరోపణే... అమ్మ లెటర్ ఒకటి సీల్‌చేసి ఉన్నది లాకర్‌లో అది తెచ్చి చదవరా తమ్ముడూ! వీళ్లకి అనుమానం తీరుతుందీ"అంటూ దండని పక్కన పెట్టి తమ్ముణ్ని కదిపాడు.

ఉత్తరం ఇలా వుంది.

"మీకు అన్నీ సమకూరాయిరా అబ్బాయిలూ, అమ్మాయిలూ...మేం ఇవ్వాల్సిన జీవితాలు మీకు ఇచ్చేశాం...నా పెన్షన్ నేనే తింటున్నాను

పెద్దబ్బాయి లేచాడు. చిన్నవాడు ఆశ్చర్యంగా చూస్తూ లేచాడు. "ఇది బొమ్మకాదు సార్!...ఇది మా ఒక్కళ్లకే అమ్మ కూడా కాదు... మన అందరికీ "అమ్మ" అయిన ఈ బొమ్మని పదండి మీ వోల్డేజి హోం లో మన అమ్మగాపెట్టి ఈ దండలు అక్కడే వేద్దాం"అంటూ గాద్గదిగ కంఠంతో మాటలు పెగలక కూలి పోయాడు.

అని కదూ మీ ఆరోపణ దాంట్లో సగం ప్రతినెలా 'దుర్గాబాయమ్మ వోల్డేజి హోమ్' కి ఇచ్చేశాను కదా...బంగారం అంతా మార్చి నాన్నగారిఫ్రెండ్ జగన్నాథం లాయర్ గారికి ఇచ్చాను.ఇల్లు మీ తాతలు ఇచ్చింది కాదు..నాకు స్త్రీ ధనంగా వచ్చింది. మీ అందరికీ సొంత ఇండ్లున్నాయి. సొంతసైట్‌లున్నాయి. అంచాత దీన్ని పబ్లిక్‌గా వేలం వేసి వచ్చిన సొమ్ముని మీ నాన్నగారి పేరున వృద్ధాశ్రమం డొనేట్ చేసేయ్యండి."

జగన్నాథం గారికి మా సంతానంలోని అయిదుగురికీ సమానంగా "క్యాష్" కవర్‌లలో సీలు చేసి మరీ ఇచ్చాను. అది తీసుకుని బంగారం కావాలంటే బంగారం కొనుక్కోండి. పుస్తకాలు కావాలంటే అదే కొనుక్కోండి. మాలైబ్రరీ గదిలోని పుస్తకాలన్నీ ఒక లైబ్రరీకి ఇచ్చేయండి.

'ఈ అమ్మ బొమ్మ ఒక కీలు బొమ్మ లాంటిది అనుకున్నాం. కాదురా బాబూ కాదు ఒక ఎడ్యుకేటెడ్ లేడీ ఇల్‌ట్రీట్ చేసిన మనమీద పగతీర్చుకుందిరా అన్నయ్యా మన మీద" అంది చిన్న చెల్లెలు అమ్మ మెడలో అంటే అదే పటం మీద వెయ్యాలనుకున్నదండలు అలాగే ఉన్నాయి. మీకు ఇవి వెయ్యగల అర్హత లేదురా అన్నట్లు అవి ముడుచుకు కూర్చున్నాయి.

జగన్నాథం గారు వచ్చాడు. అతని వెనకు ఓ పదిమంది తలలు నెరిసిన, శరీరాలు వయస్సుతో వంగిన ఆడామగా ఉన్నారు.

"నీలమ్మగారు మీకే కాదు మాకూ అమ్మే బాబూ! అంచాత అమ్మగారికి మీతో పాటు మేమూ పుష్పాంజలి ఘటించాలని వచ్చాం...'అన్నారు.

వెను తిరగి చూసింది నీలకాంతమ్మ సంతానం అంతా... అందరి చేతుల్లో పూలదండలున్నాయి. వాళ్లకళ్లల్లో నీళ్లు చిప్పిల్లుతున్నాయి...

అమ్మ తనకష్టార్జితం ఇదుగో ఈ వృద్ధులకీ కూడా పంచేసి వెళ్లిపోయింది. మీ అమ్మ బొమ్మకి వీళ్లని కూడా శ్రద్ధాంజలి ఘటించనివ్వండి నాయనా... రండి రాజూ, రండి రావుగారూ సుబద్రమ్మగారూ... మీ ఫ్రెండు, బొమ్మ మీరు వేసే దండలకోసం చిరునవ్వుతో చూస్తోంది అన్నారు జనాంతికంగా జగన్నాథంగారు.

అంతలో "బామ్మా! అంటూ వో ఆడపిల్ల కంఠం, రివ్వున వచ్చిన ఆమె శరీరం నీలకాంతమ్మ పటం ముందు కూలబడ్డాయి. "రాబామ్మా! అమెరికా పోదాం... అక్కడ మనకి కూడా సొసైటీ వుందీ...అంటూ డాక్టర్ హనుమా బోరున రోదించసాగింది.

ఫ్లైట్ దిగి నేరుగా వచ్చిన ఆ అమ్మాయి కళ్లు తుడుచు కుంది.

"నాన్నా! ఈ బామ్మ మనకి ఇచ్చింది ఏమిటి అన్నారు కదా నాన్నా...? అద్దంలో చూసుకుందాం అవతలికి పోయి సొసైటీలో చూసుకుందాం...తాతయ్యా ఫోటోలోకి చూద్దాం ఎటు చూసినా మన బతుకుల్ని ఇచ్చింది ఈ నీలకాంతమ్మగారేనండీ!" నే చదివిన మెడిసిన్ ఆమెకు పనికి రాలేదు. అది నా దురదృష్టం"అంటూ కన్నీరు మున్నీరై రోదిస్తున్న డాక్టర్ హనుమ అనగా హనుమంతరావుగారి మనమరాల్ని ఓదార్చటానికి గంటన్నర పట్టింది.

పెద్దబ్బాయి లేచాడు. చిన్నవాడు ఆశ్చర్యంగా చూస్తూ లేచాడు.

"ఇది బొమ్మకాదు సార్!...ఇది మా ఒక్కళ్లకే అమ్మ కూడా కాదు... మన అందరికీ "అమ్మ" అయిన ఈ బొమ్మని పదండి మీ వోల్డేజి హోం లో మన అమ్మగాపెట్టి ఈ దండలు అక్కడే వేద్దాం"అంటూ గాద్గదిగ కంఠంతో మాటలు పెగలక కూలి పోయాడు.

బామ్మ బొమ్మ కాదు ఆమె ఒక మాడర్న్ మదరిండియా లెటర్ పే అవర్‌హోమ్ టు హెర్ అంటూ మళ్లీ పసిపాప లాగ అయిపోయి విలపించింది. స్టెతస్కోపు బామ్మ పటం మీద దండలాగ వేసింది. డాక్టర్ హనుమ. అది ఆమె ఆత్మకి తృప్తి ఇచ్చినట్లు వీధి తలుపులు భళ్లున త్రోసుకుంటూ విసురుగా చల్లని గాలి ఆ ఇంట ప్రవేశించింది. ●